జనవరి 05, 2017

**<u>నిర్దిష్ట బ్యాంక్ నోట్లపై (Specified Bank Notes) వివరణ</u>**

సమర్పించబడిన నిర్దిష్ట బ్యాంక్ నోట్లపై వివిధ వర్గాల్లో, విభిన్న అంచనాలు ఉన్నాయి.

నిర్దిష్ట నోట్ల యొక్క గణాంకాలు, దేశవ్యాప్తంగా ఉన్న ఎన్నో 'కరెన్సీ చెస్ట్‌ల' (Currency Chests) వద్ద నమోదయిన అకౌంటింగ్ ఎంట్రీల ఆధారంగా, మాచే నిర్ణీత కాలాల్లో విడుదల చేయబడుతున్నాయి. ఈ పథకం డిసెంబర్ 30, 2016 తేదీన ముగిసింది గనుక, ఏవేని తప్పులు, రెండుమార్లు లెక్కింపులు వంటి పొరపాట్లు తొలగించడానికి, ఈ గణాంకాలు భౌతిక నగదు నిల్వలతో సమన్వయించవలసి ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఈ ప్రక్రియ ఇంతకు మునుపే ప్రారంభించింది. ఇది పూర్తి అయేవరకు, సమర్పించిన SBNల వాస్తవిక సంఖ్య, ఎట్టి అంచనాలు తెలియపరచవు. ఈ ప్రక్రియ శీఘ్రంగా పూర్తి చేసి, సమర్పించబడ్డ SBNల పై ఖచ్చితమైన సంఖ్యలు త్వరలో ప్రచురించడానికి, రిజర్వ్ బ్యాంక్ అన్ని చర్యలు తీసుకొంటున్నది.

**జోస్ జె. కత్తూర్**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2016-2017/1783**